శ్రీ దత్తాత్రేయ శాంతి స్తోత్రం


- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

శ్రీ దత్తాత్రేయ శాంతి స్తోత్రం - భావార్థముతో -

01. నమస్తే భగవన్ దేవ దత్తాత్రేయ జగత్ప్రభో।
సర్వబాధాప్రశమనం కురు శాంతిం ప్రయచ్ఛ మే॥

ఈ సమస్త జగత్తుకు ప్రభువైన భగవాన్ శ్రీ దత్తాత్రేయునికి నమస్కరిస్తున్నాను. నా బాధలన్నిటినీ తొలగించి నాకు శాంతిని ప్రసాదించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

02. అనసూయాసుత శ్రీశః జనపాతకనాశన।
దిగంబర నమో నిత్యం తుభ్యం మే వరదో భవ॥

పరమ పవిత్రుడై, అనసూయాదేవికి పుత్రునిగా జన్మించి, జీవుల పాపములను హరించి, వరప్రదుడై, దిగంబరుడైన శ్రీ దత్తాత్రేయుని నిత్యము స్మరిస్తున్నాను.

- - - === - - -

03. భూతప్రేతపిశాచాద్యాః యస్య స్మరణ మాత్రతః।
దూరాదేవ పలాయంతే దత్తాత్రేయం నమామి తమ్॥

కేవలము నీ నామ స్మరణ మాత్రముననే, భూత ప్రేత పిశాచములు దూరముగా పలాయనము చిత్తగిస్తాయి. అటువంటి దత్త ప్రభువుకు నమస్కరిస్తున్నాను.

- - - === - - -

04. యన్నామస్మరణాద్దైన్యం పాపం తాపం చ నశ్యతి।
భీతగ్రహార్తి దుఃస్వప్నం దత్తాత్రేయం నమామి తమ్॥

నీ దివ్య నామ స్మరణమువలన దీనత్వము, పాపము, తాపము నశిస్తాయి. భయమును కలిగించే దుఃస్వప్నములు సైతం తొలగిపోతాయి. దత్తాత్రేయ ప్రభో! నీకు ప్రణమిల్లుతున్నాను.

- - - === - - -

05. దద్రుస్ఫోటక కుష్టాది మహామారీ విషూచికాః।
నశ్యంత్యన్యేపి రోగాశ్చ దత్తాత్రేయం నమామి తమ్॥

జ్వరము, స్ఫోటకము, కుష్టు వ్యాధి, మహామారి, విష వ్యాధులన్నీ కూడా, కేవలము నీ నామ స్మరణచేతనే శమిస్తాయి. శ్రీ దత్తాత్రేయ ప్రభువుకు నమస్కారములు సమర్పిస్తున్నాను.

- - - === - - -

06. సంగజా దేశకాలోత్థాః తాపత్రయ సముద్ధితాః।
శామ్యంతి యత్ స్మరణతో దత్తాత్రేయం నమామి తమ్॥

ఇతరులతోటి చేసిన చెడు సాంగత్యము వలన, దేశ కాల పరిస్థితులవలన చేసిన తాపత్రయములన్నీ నీ దత్తాత్రేయ నామమును స్మరించినంత మాత్రముననే హరించ బడుతాయి. దత్తాత్రేయ ప్రభూ నీకు ప్రణామములు.

- - - === - - -

07. సర్పవృశ్చికదష్టాణాం విషార్తానాం శరీరిణామ్।
యన్నామ శాంతిదం శీఘ్రం దత్తాత్రేయం నమామి తమ్॥

శరీరములో విషమును వ్యాపింపచేసే - సర్పములు, వృశ్చికములు - నీ నామమును స్మరించిన వెంటనే, శీఘ్రముగా శాంతించి తొలగిపోతాయి. స్వామీ దత్తాత్రేయా! నీకు ప్రణామములు.

- - - === - - -

08. త్రివిధోత్పాతశమనం వివిధారిష్టనాశనమ్।
యన్నామ క్రూరభీతిఘ్నం దత్తాత్రేయం నమామి తమ్॥

మూడు రకములైన ఉత్పాతములు, అనేకమైన అరిష్టములు, క్రూరము, భయంకర సన్నివేశములు, కేవలము నీ స్మరణ మాత్రముననే తొలగిపోతాయి. దత్తాత్రేయా! నీకు ప్రణామములు.

- - - === - - -

09. వైర్యాదికృతమంత్రాది ప్రయోగా యస్య కీర్తనాత్।
నశ్యంతి దేహబాధాశ్చ దత్తాత్రేయం నమామి తమ్॥

శత్రువులచే చేయబడిన మంత్ర, తంత్ర ప్రయోగములు, శారీరక సంబంధమైన బాధలు, నీ నామమును స్మరించిన మాత్రముననే తక్షణం తొలగిపోతాయి. స్వామీ దత్తాత్రేయా! నీకు ప్రణామములు.

- - - === - - -

10. యచ్ఛిష్యస్మరణాత్ సద్యో గతనష్టాది లభ్యతే।
యశ్చమే సర్వతస్త్రాతా దత్తాత్రేయం నమామి తమ్॥

నీ శిష్యులమైన మా చేత చేయబడిన ఈ స్తోత్రము వలన గతములో సంభవించిన నష్టములన్నీ తొలగిపోయి, నిత్యము శుభము, సంతోషము ప్రాప్తిస్తుంది. దత్తాత్రేయ ప్రభువుకు నమస్కారములు.

- - - === - - -

11. జయ లాభ యశః కామ దాతుర్దత్తస్య యః స్తవమ్।
భోగమోక్షప్రదస్యేమం పఠేద్దత్తప్రియో భవేత్॥

ఈ స్తోత్రమును నిరంతరము భక్తి శ్రద్ధలతో పఠించినవారికి కార్య జయము, చిర యశస్సు, ఉద్యోగ వ్యాపార లాభము, సకల భోగములు లభించటమే కాక, అంత్యమున మోక్షము కూడా సిద్ధిస్తుంది.

– – – === – – –

12. దేవనాథగురో స్వామిన్ దేశిక స్వాత్మనాయక।
త్రాహి త్రాహి కృపాసింధో పూర్ణపారాయణం కురు॥

గురు స్వరూపుడు, దైవ స్వరూపుడు, దయాసముద్రుడు, నా ఆత్మదైవమైన దత్తాత్రేయుని, నా ఈ పారాయణను సంపూర్ణము చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

– – – === – – –


– – ఇతి శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య శ్రీవాసుదేవానంద సరస్వతీ విరచిత

" శ్రీ దత్తాత్రేయ శాంతి స్తోత్రం " సంపూర్ణమ్ – –

– – – === – – –

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)

Kiron Type Institute